ఆంధ్రప్రభ
గ్రేటర్ సమాచారం

ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శంకర్ సస్పెండ్

ఉప్పల్,జూన్ 23 (ప్రభన్యూస్): నిందితుల వద్ద డబ్బులు వసూళ్లు చేశారనే అభియోగం లో ఎస్ఐ శంకర్ ను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.ఉప్పల్ బాగాయత్ లో 14 వ తేదీ అర్ధరాత్రి 1 గంటల ప్రాంతం లో ఇద్దరు ప్రేమికులను బెదిరించి డబ్బులు అడిగిన కేసులో నిందితులపై కేసు నమోదు చెయ్యకుండా పిట్టి కేసు పెట్టి కేస్ క్లోస్ చేసిన ఎస్ఐ శంకర్ ను సస్పెండ్ చేసిన పోలీస్ ఉన్నతాధికారులు.మధ్యవర్తులు అయిన బర్ల శివ,సంతోష్ రెడ్డి లు నిందితులు అయిన పీర్జాదిగూడకు చెందిన అమరేందర్,మారుతీ,ఉదయ్, రామ్ చరణ్,శశివలీ అనే 5 గురు వ్యక్తుల వద్ద ఎస్ఐ శంకర్ కు 2 లక్షల 70 వేల రూపాయలు తీసుకున్నారని అభియోగం నిజం కావడంతో ఎస్ఐ శంకర్ ను సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది.ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ గా ఉన్న ఎలక్షన్ రెడ్డి ని రాచకొండ సీపీ కార్యాలయానికి అటాచ్ చేసిన ఉన్నతాధికారులు.

హైదరాబాద్‌లో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభం

- సీబీఎన్ ఫోరం వ్యవస్థాపకుడు జెనెక్స్ అమర్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- ఆదివారం నుంచి సేవలు ప్రారంభం
- పేద వారికి ఒక్కపూటైనా కడుపు నింపాలి : అమర్

ప్రభన్యూస్,హైదరాబాద్: తెలంగాణలో తొలి అన్న క్యాంటీన్ హైదరాబాద్ లో ఆదివారం ప్రారంభమైంది. సీబీఎన్ ఫోరం వ్యవస్థాపకుడు జెనెక్స్ అమర్ ఈ క్యాంటీన్ ను ప్రారంభించారు. పేద వారికి కనీసం ఒక్క పూటైనా కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ ను ప్రారంభించినట్లు అమర్ వివరించారు. ఐదు రూపాయలకే కడుపు నిండా తినే అవకాశం ఈ క్యాంటీన్ ద్వారా కలుగుతుందని చెప్పారు. భోజనం చేసే వారి ఆశీస్సులతో చంద్రబాబు నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉంటారని, ఉండాలని కోరుకుంటున్నట్లు అమర్ తెలిపారు. పేదోళ్ల ఆశీస్సులు, భగవంతుడి ఆశీర్వాదంతో చంద్రబాబు మరింత ఆరోగ్యంగా ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు 500 మంది పేద వారి ఆకలి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.హైదారాబాద్ లోని మాదాపూర్ లో 100 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్ విషయం చంద్రబాబు దృష్టికి ఇంకా తీసుకెళ్లలేదని అమర్ చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా ఉంటారని, ఆయనకు వీలు చిక్కినపుడు కలిసి మాట్లాడుతామని వివరించారు. క్యాంటీన్ ను ప్రస్తుతం తాను ఒక్కడినే ప్రారంభించినా.. స్నేహితులు, దాతల సహకారంతో సిటీ అంతటా ఇలాంటి క్యాంటీన్లను విస్తరించే ఆలోచన ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు ఎందరో పేదల ఆకలి తీర్చి వారి ఆదరణ పొందాయని అమర్ అన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో తెలంగాణలో సైతం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాల సీజ్

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 23(ప్రభన్యూస్) : రంగారెడ్డిజిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గౌరెల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు ఆదేశాల అనుసారం సిబ్బంది సీజ్ చేశారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాటు పడితే చర్యలు తప్పవని సూచించారు.

డాక్టర్ తిలక్‌ను అడిషనల్ డైరెక్టర్‌గా నియమించిన ఇండో నేపాల్ సంస్థ

- భారతదేశం నేపాల్ కూటమి కి అడిషనల్ డైరెక్టర్
- గతంలో మానవ హక్కుల అవినీతి నిరోధక శాఖ చైర్మన్‌గా సేవలు
- సంస్కృతి, వాణిజ్యం, విద్య కోసం కృషి చేస్తా: డాక్టర్ రామ్ తిలక్

ప్రభన్యూస్, హైదరాబాద్ : ప్రముఖ సామాజికవేత్త డా.రామ్ తిలక్‌ని సంస్కృతి, వాణిజ్యం, విద్య కోసం భారతదేశం నేపాల్ కూటమి కి అడిషనల్ డైరెక్టర్ గా నియామకాన్ని ధృవీకరిస్తూ ఆ సంస్థ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. రామ్ తిలక్ గతంలో మానవ హక్కుల అవినీతి నిరోధక శాఖ చైర్మన్, భారత-నేపాల్ శాంతి రాయబారిగా సేవలు అందించారు.ఈ సందర్భంగా రామ్ తిలక్ మాట్లాడుతూ భారత దేశ- నేపాల్ దేశ సంస్కృతి ,వాణిజ్య, విద్య సేవలు పెంపొందించే అవకాశం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శక్తి వంచన లేకుండా కృషి చేసి రెండు దేశాల మధ్య శాంతి సమరస్యలు భంగం కలగకుండా కృషి చేస్తానని చెప్పారు.

శ్రీశివ శంకర్ క్రాంతి సేవా సమితీ క్రాంతి భవనం

నూతన అధ్యక్షులుగా పడాల అనంత్ కృష్ణ

శ్రీశివశంకర్ క్రాంతి సేవా సమితి నూతన అధ్యక్షులు పడాల అనంత్ కృష్ణ, కార్యవర్గం

కార్వాన్,జూన్ 23 (ప్రభ న్యూస్) : అంధ్రూన్ కార్వాన్ ప్రాంతంలో సూమారు 60 సంవత్సరాలపై చరిత్రకలిగిన శ్రీశివ శంకర్ క్రాంతి సేవా సమితీ ఎన్నికలు ఆదివారం నిర్వహిం చారు.కాగా శ్రీశివ శంకర్ క్రాంతి సేవా సమితీ క్రాంతీ భవనం నూతన అధ్యక్షులుగా పడాల అనంత్‌కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఆయన భారతీయ జనతా పార్టీ యువ మోర్చ తెలంగాణ రాష్ట్ర ప్ర.కార్యదర్శిగా,భాజపా అనుబంద మేరిమట్టి మేరాదేశ్ తెలంగాణ రాష్ట్రకమిటీ కార్యవర్గ సభ్యులు పడాల అనంత్ కృష్ణ బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పడాల మాట్లాడుతూ..సనాతన దర్మంకోసం,పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తు,తనపై విశ్వాసంతో శ్రీశివ శంకర్ క్రాంతి సేవా సమితీ నూతన అధ్యక్షులుగా అప్పగించిన బాధ్యతలను ఏలాంటి పక్షపాతం లేకుండా త్రకరణ శుద్ధిగా నిర్వహిస్తానని, పెద్దలందరి సూచనల మేరకు సమితి భవనం నిర్మాణం, అభివృద్ధికి పాటుపడతానని పడాల అనంత్ కృష్ణ తెలిపారు.కమిటీ ఉపాధ్యక్షులుగా రావుల రాఘవేంద్ర,ప్రధాన కార్యదర్శిగా సట్టగల్ల శ్యామ్ లింగం,సహాయ కార్యదర్శిగా రావుల పవన్ కుమార్,కోశాధికారిగా నల్ల నర్సింగ్ రావు,స్పోర్ట్సు కార్యదర్శులుగా ఎర్రోళ శ్రీకాంత్,కల్చరల్ కార్యదర్శిగా పొట్టిపొచ్చాలల్లూ,కార్యవర్గ సభ్యులుగా పడాల రమేష్,పాశం ప్రణయ్ రాం,జితేష్ శర్మా,పానుగంటి వేంకటేశ్వర్ రావు,నల్వాడి మహేశ్వర్, ఎ.వేంకటేశ్వర్ ఎన్నికైనారు.

బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

కార్పొరేట్ కార్యాలయం: సెరీబ్రం ఐటీ పార్క్, బి2 బిల్డింగ్, 5వ అంతస్తు, కల్యాణినగర్, పూణె, మహారాష్ట్ర 411014. శాఖా కార్యాలయం :ఆఫీస్ నెం. 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 203, ఆఫీస్ నెం. 3ఎ & 3బి, ఆదిత్య ట్రేడ్ సెంటర్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ఫైన్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా- 500038. అధీకృత అధికారి వివరాలు : పేరు రాజేష్ సింగ్ ఇ-మెయిల్ ఐడి : rajesh.singh@bajajfinserv.in, మొబైల్ నెం.9703202320/8669189048

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు దిగువ వివరించిన స్థిరాస్తిని బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిహెచ్ఎఫ్ఎల్) కు తనఖా ఉంచారు మరియు SARFAESI ACT 2002 మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి అధీకృత అధికారిచే సదరు స్థిరాస్తి ('హామీగల ఆస్తి/ఆస్తి') స్వాధీనం చేసుకోబడినది. హామీగల ఆస్తిని దిగువ వివరించిన విధంగా 'బిహెచ్ఎఫ్ఎల్'కు చెల్లించవలసిన రుణ బాకీలు, వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలగునవి రాబట్టుట కొరకు బిడ్డింగ్ ద్వారా బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగును. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫార్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ నెం. 8 & 9 క్రింద, (ఇక మీదట రూల్స్‌గా వ్యవహరించబడును) మరియు దిగువ పేర్కొనబడిన నియమనిబంధనలపై **డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి సమక్షంలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎ 9/2024తుది తీర్పునకు లోబడి కూడ "అక్కడ ఎది ఉంటే అది", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "ఎటువంటి రుణ బాధ్యత లేకుండా"** పద్ధతిన 26.07.2024న హామీగల ఆస్తి విక్రయించబడును.

రుణఖాతా వివరాలు/ రుణగ్రహీత/లు & గ్యారంటారు/లు పేరు & చిరునామా	1. ఇ-వేలం తేదీ & సమయం 2. ఇఎండి సమర్పించుటకు చివరి తేది 3. ఆస్తి తనిఖీ తేదీ & సమయం	1. రిజర్వు ధర 2. ఆస్తి యొక్క ఇఎండి 3. బిడ్ పెంపుదల
LAN:- 400ZLH66506732 1. ఆటోమేటిక్ ఎక్స్‌ప్రెస్ కార్ వాష్ దీని అధీకృత వ్యక్తి పసుమర్తి అశ్వనికుమార్‌చే ప్రాతినిధ్యం వహించబడినది. సర్వే నెం.73, ప్లాట్ నెం.11, ఎన్‌టిఆర్ బైపాస్ రోడ్డు ప్రక్కన, మహేంద్ర జనరేటర్స్, ఖమ్మం, తెలంగాణ 507001 2.పసుమర్తి అశ్వనికుమార్, 3.పసుమర్తి రమణారావు పై ఇరువురి నివాసం : 5-6-3, ప్లాట్ నెం.3, రోడ్డు నెం.1, వనస్థలిపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, టిఎస్ 500070 వద్దకూడా : ప్లాట్ నెం.200 & 201 ప్రగతి కోఆపరేటివ్ సొసైటీ ఆటోనగర్, రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర, వరంగల్ క్రాస్ రోడ్డు, ఖమ్మం 507003 **చెల్లించవలసిన మొత్తం బకాయి: రూ.67,31,105/-** (అరవై ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ఒక వంద ఐదు రూపాయలు మాత్రమే) తోపాటు 12.06.2024 నుండి వర్తించు విధంగా తదుపరి వడ్డీ మరియు అయ్యే ఛార్జీలు.	1) ఇ-వేలం తేదీ: 26/07/2024న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల మధ్య 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 2) కెవైసి తో ఇఎండి సమర్పించుటకు చివరి తేది: 25.07.2024న సా.5.00 గం.ల వరకు (బిఎస్‌టి) 3) తనిఖీ తేది: 24.06.2024 నుండి 24.07.2024 వరకు ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య(బిఎస్‌టి)	1.రిజర్వు ధర : రూ. 65,00,000/- (అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) 2.ఇఎండి: రూ.6,50,000/- (ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) రిజర్వు ధర యొక్క 10%, 3. బిడ్ పెంపుదల - రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే) & అట్టి గుణిజాలలో చరాస్తుల కొరకు రిజర్వు ధర : రూ.36,500/- (ముప్పై ఆరు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.3,650/- (మూడు వేల ఆరు వందలయాభై రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల - రూ.1,000/- (ఒక వెయ్యి రూపాయలు మాత్రమే) & అట్టి గుణిజాలలో

స్థిరాస్తి వివరణ : దిగువ ఆస్తి యావత్తు : ప్లాట్ నెం.3, దక్షిణ భాగం, విస్తీర్ణం 142.5చ.గ.లు సర్వే నెం.201 భాగం, కొత్త సర్వే నెం.2013, వార్డు నెం.5, బ్లాక్ -6, వైదేహినగర్, సాహేబ్‌నగర్ కలాన్ గ్రామం, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా మరియు సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.3 భాగం, దక్షిణం : ప్లాట్ నెం.7, తూర్పు : ప్లాట్ నెం.1 & 4, పడమర : రోడ్డు.

చరాస్తుల వివరణ : 5 సీటర్లతో సోఫాసెట్ 1, వుడెన్‌సోఫా 3 సీటర్ 1, పూఫ్ 2, ప్లాస్టిక్ కుర్చీలు 3, వుడెన్ కుర్చీలు 2, టివి ఐవా 1, టివి పాత-1, టివిక్యాబినెట్, ఫ్రిజ్- వాల్‌పూల్ 1, 3 సీటర్స్‌తో సోఫా 1, వాషింగ్‌మెషిన్ 1, ప్లాస్టిక్ టేబుల్ 1, పాత పుస్తకాలు, చాండీలర్, 1, సీలింగ్ ఫ్యాన్ 5 ఎసి 2, ప్లాస్టిక్ క్యాబినెట్ 1, మెటల్ కాట్ అండ్ మ్యాట్రస్ 1, ప్లాస్టిక్ కంటైనర్లు, బట్టలు, ట్యూబ్‌లైట్లు 2, వుడెన్ కాట్ 1, స్టీల్ అల్మారా 1, వుడెన్‌కుర్చీలు 3, ఎలక్ట్రిక్ కుక్కర్ 1, వ్యాక్యూమ్ క్లీనర్ 1, డ్రెస్సింగ్ టేబుల్ 1, సూట్‌కేసులు 6, ట్రంక్ బాక్స్ 1, యుటెన్సిల్స్ లాట్, 4 బర్నర్‌తో గ్యాస్ స్టౌవ్ 1, గ్యాస్‌సిలిండర్లు 2, వెట్‌గ్రైండర్ 1, గీజర్ 1

బహిరంగ వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధముగా ఉన్నవి :

● బహిరంగ వేలము **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"ఎలాంటి రుణ భారాలు లేకుండా పద్ధతిన"** నిర్వహించబడును మరియు **బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసినప్పటికీ లేదా తెలవనప్పటికీ అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ రుణభారాలతో విక్రయించడం జరుగును. ● హామీగల ఆస్తి రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. ● ఇ-వేలం పోర్టల్ ద్వారా వేలం అమ్మకం ఆన్‌లైన్‌లో ఉంటుంది. ● పోర్టల్ https://bankauctions.in ద్వారా 26 జులై, 2024న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.వరకు ప్రతి 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో ఇ-వేలం ఉంటుంది. ● పూర్తి నియమనిబంధనల కొరకు కంపెనీ వెబ్‌సైట్ URL https://www.bajajhousingfinance.in/auction-notices లో దయచేసి పరిశీలించగలరు లేదా ఏదేని సందేహ నివృత్తి కొరకు అధీకృత అధికారిని దయచేసి సంప్రదించగలరు.

తేది: 24-06-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి (రాజేష్‌సింగ్), బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

కార్పొరేట్ కార్యాలయం: సెరీబ్రం ఐటీ పార్క్, బి2 బిల్డింగ్, 5వ అంతస్తు, కల్యాణినగర్, పూణె, మహారాష్ట్ర 411014. శాఖా కార్యాలయం: 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 203, ఆఫీస్ నెం. 3ఎ & 3బి, ఆదిత్య ట్రేడ్ సెంటర్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ఫైన్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా- 500038.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 యొక్క రూల్ 8 (1). (అనుబంధం-IV)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ సంతకందారు **మెస్సర్స్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీత (లు)/ సహరుణగ్రహీత (లు)/గ్యారంటారు (లు)లకు **డిమాండ్ నోటీసు (లు)** జారీ చేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి **60 రోజుల** లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు)/ "గ్యారంటారు (లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఇందుమూలముగా రుణగ్రహీత(లు)/ సహరుణగ్రహీత(లు)/గ్యారంటారు (లు) మరియు సాధారణ ప్రజానీకము నకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 (1)తో చదువుకొనే విధంగా సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అధికారులను అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని **మెస్సర్స్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** తరఫున దిగువ సంతకందారు స్వాధీనపర్చుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ గ్యారంటారు (లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఒకవేళ సదరు ఆస్తితో ఏదైన లావాదేవీలు జరిపితే దిగువ పేర్కొనబడిన విధముగా మొత్తం(లు) సహా ఆపై తదుపరి వడ్డీ కొరకు బిహెచ్ఎఫ్ఎల్ యొక్క మొదటి ఛార్జీకి లోబడి ఉండగలదు.

రుణగ్రహీత(లు) / గ్యారంటారు (లు) యొక్క పేరు (ఎల్ఎఎన్ నెం., శాఖ పేరు)	హామీగల ఆస్తి యొక్క వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది
శాఖ: హైదరాబాద్ LAN No.H400HLP0155336 & H400LPT0344827 1. తలమర్ల ఉపేంద్ర (రుణగ్రహీత) 2. తలమర్ల అనుమాయ (సహ రుణగ్రహీత) పై ఇరువురి నివాసం: 46- 32/47, బాబానగర్, నాచారం,ఉప్పల్, రంగారెడ్డి, బస్‌డిపో దగ్గర, హైదరాబాద్, తెలంగాణ -500076	**దిగువ వివరించిన వ్యవసాయేతర ఆస్తి పూర్తిగా పీస్ మరియు పార్సిల్:** బ్లాక్ నెం.6, బాబానగర్, నాచారం గ్రామం, ఉప్పల్ మండలం, కాప్రా మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్‌టి ఉప్పల్ పరిధిలో ఉన్న విస్తీర్ణం 219.55చ.గ.లు లేదా 183.5చ. మీ.లు, సర్వే నెం.30, 37, 39 & 40లో ప్లాట్ నెం.51/8 పూర్తిగా. **తూర్పు :** ఇల్లు, **పడమర :** 25' రోడ్డు, **ఉత్తరం :** ఇల్లు, **దక్షిణం :** ఇల్లు	20 మార్చి,2024 **రూ.68,94,272/-** (అరవై ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)	20 - జూన్- 2024

తేది: 24-06-2024, ప్రదేశం: రంగారెడ్డి సం/- అధీకృత అధికారి, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్